శివనగర్-కంజర్ల రోడ్డుకు మరమ్మతులు

శివనగర్-కంజర్ల రోడ్డుకు మరమ్మతులు జరుగుతున్న దృశ్యం

జిన్నారం, జూలై 30: మండలంలోని శివనగర్-కంజర్ల రోడ్డుపై భారీ గుంతలు తేలి రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుండడంతో ఈనెల 22న 'గుంతలు తేలిన శివనగర్-కంజర్ల రోడ్డు' శీర్షికన నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైంది. ప్రయాణికుల నరకయాతన, వాహనదారుల ఇబ్బందులపై అధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు ఆర్‌అండ్‌బీ అధికారులు మంగళవారం గుంతలు పడిన రోడ్డుకు మరమత్తులు చేయించారు. వెట్‌మిక్స్‌తో గుంతలను పూడ్చి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. శివనగర్-కంజర్ల రోడ్డు బాగు చేయడంపై 'నమస్తే తెలంగాణ'కు, ఆర్‌అండ్‌బీ అధికారులకు ప్రయాణికులు ధన్యవాదాలు తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

మొక్కలను పరిశీలిస్తున్న అధికారులు

అందోల్, జూలై 30: ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలలని ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్ అన్నారు. మంగళవారం మండలంలోని సంగుపేటలో డంపింగ్ యార్డు, వైకుంఠధామం, నర్సరీ, పల్లెప్రకృతి వనం, రైతు వేదికలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్తను వేరుగా చేసి పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలన్నారు. డంపుయార్డులో తడి, పొడి చెత్తను వేరుచేసే విధానం పరిశీలించడంతో పాటు నర్సరీ, రైతువేదికల వద్ద మొక్కలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో అశోక్, ఏపీవో అర్చన, టీఏలు ప్రశాంత్, తక్కొర్‌రెడ్డి, ఎఫ్‌ఏ సత్యనారాయణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

గుమ్మడిదల, జూలై 30: పేద కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుడు అండగా నిలిచాడు. మండలంలోని కానుకుంట గ్రామానికి చెందిన గ్యారల బాబు అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మంగళవారం బాధిత కుటుంబానికి తనవంతు సాయంగా రూ.5 వేలు అందజేశారు. మాజీ వైస్‌ఎంపీపీ నక్క మంజుల వెంకటేశ్‌గౌడ్, గ్రామకమిటీ అధ్యక్షుడు ముద్రికాచారి, ప్రధాన కార్యదర్శి తుడుం కాంతారావు, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గుండగళ్ల వెంకటేశ్ ఉన్నారు. మరో కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఆగస్టు 3వ తేదీన నిర్వహించే పీర్ల పండుగకు రావాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గోవర్ధన్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పీర్ల పండుగ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

పంపిణీ చేసిన కామిక్ పుస్తకాలతో విద్యార్థులు

పటాన్‌చెరు, జూలై 30: చిన్నారులపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు, అవగాహన కల్పించేందుకు ప్రచురించిన రైజ్ యువర్ వాయిస్ కామిక్ పుస్తకాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. మంగళవారం పటాన్‌చెరు మండలం పాశమైలారం గ్రామంలో చైల్డ్ చాప్టర్ అసోసియేషన్, స్వచ్ఛంద సంస్థ మినోవా మైన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన రైజ్ యువర్ వాయిస్ కామిక్ పుస్తకాన్ని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. చైల్డ్ చాప్టర్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు జాకీర్ హుస్సేన్ షేక్ విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. కామిక్ బొమ్మల ద్వారా బ్యాడ్ టచ్ గురించి చూపించారు. విద్యార్థులు ఎప్పుడూ అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సస్పెండయ్యాక తప్పుడు రికార్డులు'

కోహీర్, జూలై 30: తాను విధుల్లో లేకపోయినా తప్పుడు రికార్డులు సృష్టించిన పంచాయతీ కార్యదర్శిపై విచారణ చేపట్టాలని మండల పంచాయతీ అధికారి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం కోహీర్ పట్టణంలో పర్యటించి ఇంటి నంబర్ల కేటాయింపుల్లో అవకతవకలను గుర్తించారు. బస్టాండ్ వెనకాల ఉన్న ప్రొహిబిటెడ్ స్థలంలో 301 మందికి అసెస్‌మెంట్ నంబర్లను కేటాయించాడని వెల్లడించాడు. ఇండ్లు నిర్మించకుండానే 301మంది ఇండ్లు కట్టుకున్నట్లు 18 మంది పేర్లపై రికార్డు చేశాడన్నారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మణాచారి పలు కారణాలతో 2024 ఏప్రిల్ 8వ తేదీన సస్పెండ్ అయ్యాడన్నారు. అనంతరం కార్యదర్శిగా విధుల్లో చేరిన విజయ్‌కుమార్ కూడా సమాచారం లేకుండా సెలవులో వెళ్లినందుకు అతడిని జూన్ 3వ తేదీన సస్పెంచ్ చేసినట్లు తెలిపారు. కానీ, విజయ్‌కుమార్ సస్పెండ్ కాగానే ఎంపీపీ కార్యాలయ ఆపరేటర్ల సహాయంతో పాస్‌వర్డ్ తెలుసుకొని తప్పుడు రికార్డులను నమోదు చేశాడని వివరించారు. 301 ఇండ్లు కేవలం 18 మందిపై రికార్డు చేయడం, ఇందులో 60 ఇండ్లకు ఒకే వ్యక్తి పేరున అసెస్‌మెంట్ నంబర్లను రికార్డు చేయడం విశేషం. విచారణలో ఎంపీవో వెంట మహ్మద్ మిస్కీన్ తదితరులు ఉన్నారు.

నేడు దివ్యాంగుల గుర్తింపు శిబిరం

సంగారెడ్డి కలెక్టరేట్, జూలై 30: ఉపకరణాలను అందించేందుకు దివ్యాంగుల గుర్తింపు శిబిరాన్ని 31న బుధవారం పట్టణంలోని సంజీవనగర్ ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో నిర్వహించనున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. వివిధ రకాల దివ్యాంగులకు సహాయ పరికరాలు అందించేందుకు అర్హత గల దివ్యాంగులను గుర్తించేందుకు సమగ్ర శిక్ష, అలింకో సంయుక్త ఆధ్వర్యంలో శిబిరం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో అవసరమైన, అర్హులైన దివ్యాంగ విద్యార్థులు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డు, దివ్యాంగుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు ప్రతులు, పాఠశాల బోనాఫైడ్ సర్టిఫికెట్లతో హాజరయ్యేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అలింకో ఆధ్వర్యంలో అర్హులైన వారికి ట్రై సైకిళ్లు, వీల్ చైర్, కాలీపర్స్, చంక కర్రలు, కృత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు, రొలేటర్స్ తదితర సహాయ పరికరాలను అందిస్తామని తెలిపారు.

శిథిలావస్థలో చిమ్నాపూర్ బడి

- వర్షానికి ఉరుస్తున్న ప్రాథమిక పాఠశాల పైకప్పులు
- ఒకే గదిలో అన్ని తరగతులకు విద్యభ్యాసం
- పెచ్చులూడిన పైకప్పులు, అస్తవ్యస్తంగా కరెంట్ వైర్లు
- భయాందోళనలో విద్యార్థులు
- జాడలేని రూ.4లక్షల మరమ్మతుల నిధులు

శిథిలావస్థకు చేరిన చిమ్నాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

కంది, జూలై 30: కంది మండల పరిధిలోని చిమ్నాపూర్ ప్రభుత్వ పాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరింది. వర్షానికి తరగతి గదులు ఉరుస్తుండటంతో ఒకే గదిలో అన్ని తరగతులు నిర్వాహించాల్సిన దుస్థితి. కురుస్తున్న వర్షాలకు పాఠశాల భవనం ఎక్కడ కూలిపోతుందోనని ఉపాధ్యాయులు, విద్యార్థులు భయభ్రాంతులకు గురువుతున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ పాఠశాలను అధికారులు పట్టించుకోకపోవడం గమనర్హం. కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య ఘననీయంగా తగ్గింది.

మొత్తం 30 మంది విద్యార్థులు

చిమ్నాపూర్ ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు ఉన్న 30 మంది విద్యార్థులకు ముగ్గురు టీచర్లు ఉన్నారు. మరో రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న చిమ్నాపూర్ తండా పాఠశాల సైతం శిథిలావస్థకు చేరడంతో అక్కడున్న 10 మంది విద్యార్థులను చిమ్నాపూర్‌కు తరలించారు. వర్షం పడినప్పుడు పైకప్పు పెచ్చులూడడం, ఉరవడం వంటి సమస్యలు నరకయాతనగా మారాయి. ప్రధానోపాధ్యాయుడి గది, వరాండాలో పాఠాలు బోధించాల్సిన పరిస్థితి ఉంది. పెంకు టిళ్లు మాదిరి ఉన్న హెచ్ఎం కార్యాలయ పైకప్పుకు ప్లాస్టిక్ కవర్ కప్పి పాఠాలు చెప్పాల్సిన పరిస్థితి. చిమ్నాపూర్, చిమ్నాపూర్ తండాల్లో సుమారు 1000 మంది జనాభా ఉన్నా కేవలం 30 మంది పిల్లలు మాత్రమే ఇక్కడ చదువుతున్నారు. పాఠశాలలో విద్యుత్ వైర్లన్నీ గోడలకు వెలాడుతూ దర్శనమిస్తున్నాయి.

పెచ్చులూడిన తరగతి గది పైకప్పు

కొత్త భవనం నిర్మించాలి

పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. వర్షాలకు తరగతి గదులన్నీ ఉరుస్తున్నాయి. గదుల్లో కూర్చోలేని పరిస్థితి ఉంది. పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందకు తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. వీలైనంత తొందరగా కొత్తగా పాఠశాల భవనం నిర్మించాలి. విద్యార్థులకు ఆట స్థలం కూడా లేదు. క్రీడా మైదానంతో కూడిన నూతన పాఠశాల భవనం నిర్మించాలి.

- ఎండీ అఫ్జల్, చిమ్నాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

అమ్మ ఆదర్శ పాఠశాల కింద రూ.4లక్షల నిధులు మంజూరైనప్పటికీ పాఠశాల మాత్రం మరమ్మతులకు నోచుకోలేదు. ఆ నిధులు ఎమయ్యాయో తెలియని పరిస్థితి ఉంది. పిల్లలను ఈ పాఠశాలకు పంపేందుకు తల్లిదండ్రులు భయపడుతున్నారు. శిథిలావస్థలో ఉన్న ఈ పాఠశాలను కూల్చివేసి నూతన భవనం నిర్మించాలని కోరుతున్నారు.

రేపు స్పాట్ అడ్మిషన్లు

నారాయణఖేడ్, జూలై 30: 'ఖేడ్' మండలం జుక్కల్ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో ఆగస్ట్ 1న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, ఉప ప్రధానాచార్యులు ప్రియదర్శిని మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతిలో ఎస్టీ 10, ఎస్సీ 3, బీసీ 1, ఆరో తరగతిలో ఎస్టీ 1, ఏడో తరగతిలో ఎస్టీ 2, 8వ తరగతిలో ఎస్టీ 4, 9వ తరగతిలో ఎస్టీ 10, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీలో ఎస్టీ 4, ఎంపీసీలో ఎస్టీ 28 సీట్లు ఖాళీలుగా ఉన్నట్లు తెలిపారు. అర్హులైన వారు బోనాఫైడ్, కులం, ఆదాయం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను అగస్ట్ 1వ తేదీ 10 గంటలకు తీసుకురావాలని సూచించారు.

జిన్నారం గిరిజన గురుకులంలో..

జిన్నారం, జూలై 30: జిన్నారంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో మిగిలిన ఖాళీలను భర్తీ చేసేందుకు ఆగస్టు 1న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటనారాయణ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు, ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ మొదటి సంవత్సరంలో ఖాళీల భర్తీకి ఆగస్టు ఒకటిన స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు చెందిన ఎస్టీ విద్యార్థులు ఉదయం 10గంటల వరకు గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలకు హాజరు కావాలని కోరారు.

సైబర్ బాధితులకు బాసటగా నిలవాలి

- ఎస్పీ చెన్నూరి రూపేశ్

మాట్లాడుతున్న ఎస్పీ చెన్నూరి రూపేశ్

సంగారెడ్డి, జూలై 30: జిల్లాలో సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి నష్టపోయిన బాధితులకు బాసటగా నిలిచి వారికి న్యాయం జరిగేలా పోలీసులు పనిచేయాలని ఎస్పీ చెన్నూరి రూపేశ్ ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అర్థ వార్షిక నేర సమీక్షలో మాట్లాడారు. పెండింగ్ కేసుల వివరాలు ఎప్పటికపుడు పొందుపరిచి తన దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టిసారించాలన్నారు. తరుచూ వాహనాల తనిఖీలు చేపట్టాలని, సీసీ కెమెరాల ప్రాధాన్యతపై వివరించాలని సూచించారు. గ్రామాల్లో ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధి నిర్వహణలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన హెడ్ కానిస్టేబుళ్లు జానకీరామ్, ప్రభాకర్‌నుఅభినందించారు. సమావేశంలో డీఎస్పీ సత్తయ్య గౌడ్, రవీందర్‌రెడ్డి, రామ్‌మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేశ్, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కృష్ణ, తదితరులున్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

సంగారెడ్డి, జూలై 30: గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనే పోలీసుల లక్ష్యమని ఎస్పీ రూపేశ్ అన్నారు. జిల్లాలో కొత్తగా 331 మందిపై హిస్టరీ షీట్స్ ఓపెన్ చేశామని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనకు 87126 56777కు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు అత్యవసర సమయాలలో డయల్ 100 లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739ను సంప్రదించాలని సూచించారు.

- రెండో విడత పంట రుణమాఫీ జాబితా విడుదల
- జిల్లాలోని రైతులకు రూ.286.76 కోట్ల రుణ మాఫీ
- కలెక్టర్ వల్లూరు క్రాంతి

రుణమాఫీతో రైతులకు లబ్ధి



రైతులకు నమూనా రుణమాఫీ చెక్కును అందజేస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, జూలై 30: పంట రుణమాఫీతో రైతులకు లబ్ధి చేకూరిందని, వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకే పంట రుణమాఫీ అని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో రెండో విడత రుణమాఫీ జాబితాను విడుదల చేశారు. రుణమాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు నమూనా చెక్కును కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండో విడత రుణమాఫీ కింద రూ.లక్ష నుంచి రూ.లక్షా 50 వేల వరకు రుణం ఉన్న జిల్లాలోని 27 వేల 249 మంది రైతులకు రూ.286.76కోట్లు వారి ఖాతాల్లో జమ అయినట్లు పర్కొన్నారు. రుణమాఫీతో రైతులు బ్యాంకు నుంచి కొత్త రుణాలు పొందే అవకాశం ఏర్పడిందన్నారు. బ్యాంకు సిబ్బంది వెంటనే రుణమాఫీని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయాలన్నారు. రైతుల కోసం జిల్లా స్థాయిలో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, రైతులు నేరుగా 08455-276456 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి అంభికాసోని తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకాంక్షించారు. వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా ప్రత్యేక రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. మంగళవారం సంగారెడ్డిలో నిర్వహించిన జిల్లా మహిళా సమాఖ్య సమావేశానికి హాజరై మాట్లాడుతూ మహిళలు ఏ యూనిట్ కోసం రుణాలు తీసుకుంటున్నారో ఆ యూనిట్లు ఏర్పాటు చేసుకొని సమర్థవంతంగా నిర్వహించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. సమావేశంలో డీఆర్డీవో జ్యోతి, అదనపు డీఆర్డీవో జంగారెడ్డి, ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఎంపీడీవో, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో కాలుష్యం దూరం

మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అందోల్, జూలై 30: మొక్కల పెంపకంతో వాతావరణంలో వాయుకాలుష్యం తగ్గి స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందని అందోల్-జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కమిషనర్ తిరుపతి అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో కౌన్సిలర్ దుర్గేశ్‌తో కలిసి ప్రజలకు మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పటణంలో పచ్చదనం పెంపొందించడమే లక్ష్యమన్నారు. అందులో భాగంగా ప్రతి ఇంటికీ మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ వినయ్, సీనియర్ న్యాయవాధి విఠల్‌రెడ్డి, కాలనీ వాసులు రాధాకృష్ణగౌడ్, మల్లయ్య, ప్రేమ్‌కుమార్, నవీన్‌గౌడ్, వీరేశం, నరసింహా గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణల నుంచి చెరువులను కాపాడండి

జిన్నారం, జూలై 30: ఆక్రమణకు గురైన చెరువు, కుంటలను కాపాడాలని ఊట్ల గ్రామ మత్స్యకారులు కోరారు. ఈ మేరకు మంగళవారం నీటిపారుదల శాఖ ఏఈ దిలీప్‌కు వినతిపత్రం ఇచ్చారు. గ్రామ పరిధిలోని చెరువు కాల్వ, కుంటలు ఆక్రమణకు గురయ్యాయని ఏఈకి వివరించారు. వివరాలను అందజేశారు. తక్షణమే స్పందించి ఆక్రమణల నుంచి చెరువు, కుంటలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ మహేశ్, నాయకులు పూజారిరాజు, సాయికుమార్, భిక్షపతి పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో అన్నదానం

అన్నదానం చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

సంగారెడ్డి, జూలై 30: నిత్యం ప్రభుత్వ దవాఖానకు వైద్య సేవల నిమిత్తం రోగులతో కలిసి కుటుంబసభ్యులు వచ్చి భోజనానికి ఇబ్బందులు పడకుండా లయన్స్ క్లబ్ అన్నదానం చేసింది. మంగళవారం క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబూరావు జన్మదినాన్ని పురస్కరించుకొని లయన్స్‌క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ క్లబ్ అధ్యక్షుడు జార్జ్ మ్యాత్యూ ఆధ్వర్యంలో సభ్యులు దవాఖానకు వచ్చిన దాదాపు 400 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ శంకరి విజయేందర్‌రెడ్డి, కార్యదర్శి నాయికోటి రామప్ప, జోన్ చైర్మన్ వెంకటేశం, డైరెక్టర్లు రజనీకాంత్, వెంకన్న, రామచంద్రం, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

రేజింతల్‌లో రైతులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్త విజయ్‌కుమార్

న్యాల్‌కల్, జూలై 30: చెరుకు సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని మండలంలోని బసంతపూర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, రాష్ట్ర చెరుకు అభివృద్ధి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని గుంజోట్టి గ్రామంలో గోదావరి, గంగా చక్కర పరిశ్రమ మాటూర్ సౌజన్యంతో చెరుకు సాగులో అనుసరించే పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆధునిక సాంకేతికత వైపు మళ్లాలన్నారు. గోదవరి గంగా చక్కర కర్మాగారం కేన్ మేనేజర్ రవీంద్రరెడ్డి మాట్లాడుతూ నవంబర్‌లో తమ ప్యాక్టరీలో రోజుకు 2500 మెట్రిక్ టన్నుల మేరకు క్రషింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. క్రషింగ్‌కు చెరుకును తరలించేందుకు ఫ్యాక్టరీ పరంగా లేబర్, హార్వెస్టింగ్ సమకూర్చుతామన్నారు. కార్యక్రమంలో గోదావరి చక్కర ఫ్యాక్టరీ ఫీల్డ్‌అఫీసర్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఫీల్డ్‌మెన్ శ్రీనివాస్, పీఎసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సీరాజొద్దీన్, తిరుపతి రెడ్డి, నాగిశెట్టి, మదన్‌రెడ్డి, శ్రీశైలం, విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.

విరమణ ప్రతి ఉద్యోగికీ సహజం

అశోక్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

వట్‌పల్లి, జూలై 30: ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గుండు లక్ష్మణ్ అన్నారు. మండల పరిధిలోని దేవునూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రాధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న అశోక్‌కుమార్ పదవీ విరమణ కార్యక్రమం సోమవారం సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్‌ను ఉపాధ్యాయులు పూలమాల, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ప్రభు, మాస పత్రిక సంపదకవర్గ సభ్యులు మనయ్య, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సిద్ధేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి స్టివెన్సన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ అందజేత

గుమ్మడిదల, జూలై 30: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం బొంతపల్లి హనార్ పరిశ్రమ యాజమాన్యం సీఎస్ఆర్ నిధులతో విద్యా సామగ్రిని అందజేశారు. హెచ్ఆర్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఎడ్యుకేషన్ అడ్వయిజర్ అరుణ్‌రెడ్డి ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, నోటు బుక్కులు, స్టేషనరీని అందజేశారు. హెచ్ఎం సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE CO-OPERATIVE TRIBUNAL OF TELANGANA STATE CHANDRAVIHAR BUILDING : AT HYDERABAD
O.P.NO. 6 OF 2024

Between:
Viswa Bharathi Mutually Aided Co-operative Credit Society Ltd., Rep. by its Authorized Signatory Sri S.N.Venugopala Swamy
...Petitioner

And
Smt. Gopi Reddy Ranjitha & others
...Respondents

To
(Respondent No. 3) Sri V.Srinivas, S/o. V.Venkat Rao, Aged about 39 Years, Occ: Business, H.No. 7-64/2, Isnapur X Road, Patancheru (M), Sanga Reddy (Dist.) -502 307, State of Telangana.

Take notice that the above Petitioner has filed a case for recovery of a sum of Rs. 2,38,22,222.96/- against all of you and you have avoiding to take notice, as such this Hon'ble Court was pleased to order notice to you through paper publication and posted the case to 23rd August, 2024. Hence, you are hereby directed to appear in person or through an advocate on 23-08-2024 at 10.30 AM before this Hon'ble Court, failing which the matter will be proceed in accordance with law.

Sd/- G.SRINIVAS, Advocate
Counsel for Petitioner

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి



సంగారెడ్డి కలెక్టరేట్: కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

సంగారెడ్డి కలెక్టరేట్, జూలై 30: వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన.. అంటూ బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. పార్టీ ఓబీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఎన్నికల్లో బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. బీసీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ధర్నాలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాష్ట్ర కార్యకవర్గ సభ్యుడు జైపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్కూరి రాజశేఖర్, నాయకులు దేశ్‌పాండే, వెంకట నర్సింహారెడ్డి, శివశంకర్, వాసు, రవి, రాములు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇండ్లను క్రమబద్ధీకరించాలి

గుమ్మడిదల, జూలై 30: జీవో 50 కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇండ్లను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ నాయకులు డిమాండ్ చేస్తూ ఒక రోజు రిలే నిరహార దీక్ష చేశారు. మంగళవారం మండలంలోని అన్నారం గ్రామంలో బీజేపీ జిల్లా నాయకుడు కావాలి ఐలేశ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఒక రోజు రిలే దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జీవో 59 కింద దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్లను క్రమబద్ధీకరించాలని కోరారు. ధర్నాకు బీజేపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నాయకులు గిద్దెరాజు, ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు సార సుజనలక్ష్మి, కన్వీనర్ నారాయణ, తాల నర్సింహా, కుమ్మరి భాగయ్య, శివరాత్రి రాజు, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇండ్లను క్రమబద్ధీకరించాలి

బొల్లారం, జూలై 30: జీవో 59 కింద డబ్బులు చెల్లించిన పేదల ఇండ్లను వెంటనే క్రమబద్ధీకరించాలని బీజేపీ బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవ